**పత్రిక ప్రకటన**

**బాలల పోటీల తేదీలు మార్పు**

**నవంబర్ 5 లోగా పేర్లు నమోదు చేసుకోవాలి**

**ప్రవేశం ఉచితం – 16 ఏళ్ల లోపు వారంతా ఆహ్వానితులే**

**వివిఎంఆర్డిఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు**

వివిఎంఆర్డిఏ , అక్టోబర్ 22: నవంబర్ 14 న పండిట్ జవహరలాల్ నెహ్రూ జయంతి సందర్భంగా వివిఎంఆర్డిఏ అధ్వర్యం లో బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించే పోటీలను నవంబర్ 8, 9 తేదీలకు మార్చడం జరిగిందని వివిఎంఆర్డిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలను తొలుత నవంబర్ 12, 13 తేదీలలో నిర్వహించాలని భావించినప్పటికి పిల్లల పరీక్షలను దృష్టి లో పెట్టుకొని 8, 9 తేదీలకు మార్చడం జరిగిందని ఆయన తెలిపారు. 14వ తేదీన మధ్యాహ్నం 3 గంటల నుండి ముగింపు వేడుకలు జరుగుతాయని, విజేతలకు బహుమతుల ప్రదానం తో పాటు అతిధుల సందేశాలు ఉంటాయని అన్నారు.

ఉదయం 10 గంటల నుండి స్పెల్ బీ, డ్రాయింగ్, జానపద, శాస్త్రీయ నృత్య పోటీలు, క్విజ్, వక్తృత్వ , వ్యాసరచన అంశాలలో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలు జూనియర్, సీనియర్ విభాగాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్పెల్ బీ , డ్రాయింగ్ పోటీలు సీనియర్, జూనియర్ విభాగాల్లో జరుగుతుందని, క్విజ్, వక్తృత్వం, వ్యాసరచన సీనియర్ విభాగాల్లో, గ్రూప్ డాన్స్ ఓపెన్ కేటగిరి లో జరుగుతుందని తెలిపారు. గ్రూప్ డాన్స్ కు గ్రూపులో 10 మంధి లోపల సభ్యులు వుండాలని స్పష్టం చేశారు. 7వ తరగతి వరకు జూనియర్స్ గాను, 8,9,10 వ తరగతుల వారు సీనియర్స్ గాను భావించడం జరుగుతుందన్నారు. డ్రాయింగ్ లో విశాఖ అందాలు అనే అంశంపై, వక్తృత్వ పోటీలో సీనియర్స్ విభాగం లో "2020 నాటికి ప్లాస్టిక్ రహిత విశాఖ – బీచ్ క్లీనింగ్ పై ప్రత్యేక దృష్టి" అనే అంశం పై ఉంటుందని అన్నారు. అదే విధంగా వ్యాస రచన పోటీలో సీనియర్స్ కు "సోషల్ మీడియా – దాని ప్రభావం" అనే అంశాలపై పోటీలు ఉంటాయని తెలిపారు. ఈ రెండు రోజులు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు 14వ తేదీన జరిగే ముగింపు సదస్సు లో బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందని పేర్కొన్నారు. ప్రవేశం ఉచితమని, ఈ పోటీల్లో పాల్గొన దలిచిన విద్యార్ధిని విద్యార్థులు నవంబర్ 5వ తేదీ లోగా చిల్డ్రన్ అరెనా నందు సాయంత్రం 5 గంటల లోపు వారి పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. పోటీల్లో పాల్గొనే ప్రతి ఒకరికి పార్టీసిపేషన్ సర్టిఫికేట్లను, విజేతలకు విన్నర్ సర్టిఫికేట్లతో పాటు బహుమతులను ముఖ్య అతిధులు, ఉన్నతాధికారులచే అందజేయడం జరుగుతుందని అన్నారు . ఇతర విరాలకు 9989923449, 9491322212, 9666642988 నంబర్లను సంప్రదించాలని అన్నారు.

జారీ : , పి.ఆర్.ఓ, వివిఎంఆర్డిఏ